నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

మంగళవారం 20 జూన్ 2023
TUESDAY, JUNE 20, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12


- 26 నుంచి రైతుబంధు డబ్బుల విడుదల
- జిల్లాలో 1.85 లక్షల మంది అన్నదాతలకు లబ్ధి
- మొదట ఎకరంలోపు భూమి ఉన్న వారికి పైసలు జమ
- విడుతల వారీగా మిగిలిన రైతులకు..
- అదునుకు డబ్బులు అందుతుండడంతో అన్నదాతల ఆనందం

2

## రైతులకు శుభవార్త





మహబూబాబాద్ జిల్లా జామండ్లపల్లి అర్బన్ పార్కులో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

# పచ్చని పండుగ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం 'హరితోత్సవం' జిల్లాలో పండుగలా సాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటారు. మహబూబాబాద్‌లో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితోత్సవంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. మొదట ఫారెస్ట్ అధికారులు బస్టాండ్ సెంటర్ నుంచి మదర్ థెరిస్సా సెంటర్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ శివారులోని జమాండ్లపల్లి అర్బన్ పార్క్‌లో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని ఉద్యమంలా కొనసాగించాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారి గూడెం గ్రామాల్లో నిర్వహించిన హరితోత్సవంలో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మొక్కలు నాటారు. రోజురోజుకూ పెరిగిపోతున్న పర్యావరణ కాలుష్యంతో జీవకోటి మనుగడకు పెను ముప్పు వాటిల్లనున్నదని అన్నారు. విషమిస్తున్న పరిస్థితిని గమనించిన సీఎం కేసీఆర్ హరితహారం అనే మహాయజ్ఞాన్ని ప్రారంభించినట్లు ఎమ్మెల్యే రెడ్యా తెలిపారు.

- మధ్యపేజీలో, 8లో

*- మహబూబాబాద్ రూరల్/మరిపెడ, జూన్ 19*

- ఊరూరా ఘనంగా 'తెలంగాణ హరితోత్సవం'
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది

## హరితయజ్ఞంతో సత్ఫలితాలు

- విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



మరిపెడ మండలం అబ్బాయిపాలెంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్



మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లి అర్బన్ పార్కులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కలెక్టర్ శశాంక

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మొక్కలతోనే మానవ మనుగడ
- హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టాలి
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- మొక్కలు నాటడంతోపాటు సంరక్షించాలి.. కలెక్టర్ కే శశాంక

## ఆకుపచ్చని తెలంగాణ కేసీఆర్ ఘనతే..

- ప్రజలు బాధ్యతగా మొక్కలు పెంచాలి
- స్వరాష్ట్రంలో అటవీ విస్తీర్ణం పెరిగింది
- సంక్షేమ పథకాలు గడపగడపకూ చేరుతున్నాయి
- సమీకృత కలెక్టరేట్ పనులు త్వరగా పూర్తి చేయాలి
- జయశంకర్ జిల్లాలో 3 వేల మందికి పైగా పోడుపట్టాలు
- రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

2లో



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎకో పార్కులో మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, చిత్రంలోఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, కలెక్టర్ భవేశ్ మిశ్రా

నాడు పాత భవనాలు, అరకొర వసతులతో కొట్టుమిట్టాడిన సర్కారు బడులు, స్వరాష్ట్రంలో సంపూర్ణ అభివృద్ధిని సాధించాయి. విద్యా వ్యవస్థలో సీఎం కేసీఆర్ విప్లవాత్మక మార్పులు తేవడంతో నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌ను తలదన్నేలా మారాయి. నాడు పాఠశాలల పునఃప్రారంభ సమయంలో విద్యార్థులకు సమస్యలే స్వాగతం పలికేవి. నేడు అత్యాధునిక సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కలగలిపిన పండుగ వాతావరణంలో విద్యార్థిలోకం 'బడిబాట' పడుతున్నది. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూళ్లన్నీ ముస్తాబయ్యాయి.

*- నెల్లికుదురు/ హనుమకొండ సిటీ, జూన్ 19*

## సర్కారు సంకల్పం.. విద్యా వికాసం

### విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

- కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ స్కూళ్లు
- 'మన ఊరు-మనబడి'తో మహర్దశ
- గుణాత్మక విద్యవైపు అడుగులు
- ఆహ్లాదం పంచుతున్న సరస్వతీ నిలయాలు
- నేడు విద్యా దినోత్సవం
- విద్యార్థులకు రాగిజావ పంపిణీకి ఏర్పాట్లు

IV

